"నేను చెప్పలేదూ....., భీమారావు ప్రేమించే పెళ్లి చేసుకున్నాట్ట.......!" అన్నాడు పరుగెత్తుకొచ్చిన 'జ్ఞానసంబంధం.'

"అవునా?' అనలేదు ప్రేమారావు. అలా అప్పట్నుంచి నోరావులించి చూశాడు.

ఆ చూపుల్లో జీవంలేదు. తనమీద తను కసిగా విసుక్కున్నాడు. వార్త మోసుకొచ్చిన జ్ఞానసంబంధాన్ని కసిరికొట్టాడు.

"అయితే నన్నేం చేయమంటావ్? కావలిస్తే నువ్వూ అఘోరించు పో......" అన్నాడు తన విసుగుదలనంతా ఆమాటల్లో గుప్పించి.

"ఏదేవిటోయ్, అంత కోప మెందుకు? మొన్న మన రూంలో జరిగిన ప్రేమాయణ చర్చా కాలక్షేపంలో నువ్వే మున్నావో జ్ఞాపకముందా?" అంటూ, అప్పటి లోగుట్టు బయటపెట్టి ప్రేమారావును అప్రమత్తుణ్ణి చేయబోయాడు జ్ఞానం.

ప్రేమారావుకా సంగతి తెలియకనా? తెలుసు. అయితే తన భోళాతనం, చాతకానితనం ఎక్కడ బయటపడిపోతుందోనని భయం! ఆ రోజు, సభ తీరిన సహాధ్యాయులు పురెక్కించగా తనూ 'ప్రేమించి తీర్తాను చూడడంబూ' ప్రగల్భాలు పలికాడు. వాళ్ల పొగడ్తలకు ఉబ్బిపోయి అలా నోరు జారేశాడు. అదంతా జ్ఞానసంబంధం ఇప్పుడు ఎక్కడ ఏకరువు పెడతాడోనని అతన్ని ముందుకు చెప్పనివ్వలేదు.

ప్రేమారావుకు జ్ఞానసంబంధం రూమ్మేటు. వూళ్లో ఆడపిల్ల లందరి చిఠావర్జా అతని దగ్గర రుంటుంది. పేరు చెబితే చాలు, నఖ శిఖ పర్యంతం వర్ణించి గోత్రంతో సహితంగా, అమ్మా నాన్నల ఉద్యోగాలతో సహితంగా కరతలామలకం చేసేస్తాడు. ప్రేమను గురించి పుస్తకాలేవీ చదవక పోయినా, ప్రేమారావులా సైకాలజీ సబ్జెక్టు తీసుకోక పోయినా ఏ పుట్టలో ఏ పాముందో, ఏ 'చిట్టి'లో ఏం గుట్టుందో ఇట్టే పసిగట్టి బయట పెట్టేస్తూంటాడు. అతను చెప్పే మాటలన్నీ కాశీ మజిలీ కధల్లా కర్ణానందంగా వింటుంటాడు ప్రేమారావు. ప్రేమారావు ఉత్సాహాన్ని పురస్కరించుకొని ఉన్నవీ లేనివీ కల్పించి మరీ కోసేస్తుంటాడు జ్ఞానసంబంధం. తన కలాంటి అనుభవాలేవీ లేనందుకు కసితీరా తిట్టుకుని, జ్ఞానసంబంధం అదృష్టాన్ని కొనియాడుతుండేవాడు ప్రేమారావు. ప్రేమారావు దురదృష్టానికి చింతించి సంతాపం ప్రకటించి 'పిచ్చి మొద్దువు, నీకేం తెలియదు నే నుడిపిస్తానుండు' అని అతనికి ధైర్యం చెబుతుండేవాడు జ్ఞాన సంబంధం. అంతటి బుద్ధిశాలి యోగ్యుడు అయిన స్నేహితుడు తనకు అండగా ఉన్నందుకు ధైర్యంతో విచారాన్ని అదుపులో పెట్టుకొంటూ వుండే

వాడు.

ప్రేమారావు ఒకనాటి ప్రగల్భాలకారణంగా, ఇంతకు ముందు 'బావున్నావా?' అని పలకరించే వాళ్లిప్పుడు 'ప్రేమిస్తున్నావా?' అని కనబడ్డప్పుడల్లా పరామర్శిస్తున్నారు. తన అసమర్థతను ముల్లు పుచ్చుకొని పొడుస్తున్నట్టున్న పలకరింపులకి మొహం చాటు చేసుకోవడమో, తోకతొక్కితే కనపడిన ప్రతివాడినీ పలకరించ నివ్వకుండా, వాళ్లకు కాఫీలు పోయించి తన గోడంతా వెళ్లబోసుకుని, "వాడ్యా యూ థింకూ........?" అని అడగడమో చేసేవాడు. అందుకు సమాధానంగా వాళ్లు: "నీ పేరే ప్రేమారావు, నువ్వు ప్రేమించక పోతే ఆబ్సర్డ్........ ప్రేమించి తీరాల్సిందే" అంటూ తలా ఒక చిట్కాను బోధించి చక్కా పోయేవారు.

వేరి బిరదాయులాంటి ప్రేమారావని పేరు పెట్టిన తల్లిమీద కాస్సేపు కోప్పడ్డాడు ప్రేమా రావు. తనపేరుకు 'ప్రేమించడాలు రావు' అనే అర్థం తీసుకుని తల్లిని వృధాగా కోప్పడ్డందుకు లెంపలేసుకుని పుసూరుమన్నాడు.

ప్రేమారావు అర్భకుడేంకాదు. అందరితో పాటు శుబ్బరంగానే వున్నాడు. ఇప్పుడిప్పుడే ఒక రకమైన ఇన్ఫీరియారిటీ కాంప్లెక్సు దయ్యంలా పట్టుకుని పీడిస్తోంది. భూమ్మీద మనుషులందరూ ప్రేమలో మునిగి తేలుతున్నట్టు, తను ఒక్కడు మాత్రమే ఏకాంతవాసం చేస్తున్నట్టు బాధపడుతున్నాడు. ఈ జబ్బు ప్రారంభమైన దాది, అతనికి మనశ్శాంతి కరువై పోయింది. అలా కరు వచ్చినపుడు సినిమాల కెళ్తుండేవాడు. సినిమా కెళ్లినా దిగులే ఎదురయ్యేది. అక్కడ విహరిస్తున్న జంటల్ని చూసి, తన ఒంటరితనాన్ని వేలెత్తి చూపించుకుని భారంగా యింటికి తిరిగొచ్చేవాడు. గాలితగిలితే ఏమైనా ఉత్సాహంగా వుంటుందేమోనని బీచ్‌కి వెళ్తే, అక్కడ అంతకంటే అధ్వాన్నం. బత్తిగా బతిమెగించి పోయారు మనుషులు అనుకునేవాడు. సాయంత్రం బజారు కెళ్లటం భయం! షికారు కెళ్లటం భయం! విందు వినోదాల కెళ్లటం భయం! అసలు బయటికొస్తేనే బోల్డంత భయం. మరి మనశ్శాంతి చిక్కమంటే ఎలా చిక్కుతుంది? పోనీ, తలుపులు బిడాయించుకుని యింట్లోనే కూచుందామన్నా పిచ్చుకలు చెంపుకు తినేస్తున్నాయో! సకల చరాచర జీవరాసులూ ప్రేమ సామ్రాజ్యంలో ప్రణయ యాత్రలు సాగిస్తున్నట్టూ, తను మాత్రం ఎందుకూ కొరగాకుండా, దద్దమ్మలా మిగిలిపోయినట్టూ కుమిలి పోయేవాడు.

ప్రేమారావుకు ప్రేమ పిచ్చి పట్టినప్పటినుంచి, ప్రేమించి తీరాలనే దీక్ష నవలంబించినప్పటి నుంచి, 'బియోలవర్', 'టీనేజి మెంటాలిటీ', 'వన్ థౌజండ్‌వేస్ ఫర్ లవ్' లాంటి పుస్తకాలెన్నో తిరగేశాడు. అవన్నీ ఫారిన్ పుస్తకాలు. ఈ దేశంలో వాతావరణం వేరు. అలాంటి పుస్తకాలు తెలుగులో లేనందుకు రచ

యితల్ని ఆడి పోసుకున్నాడు. ప్రేమకోసం ప్రత్యేకంగా సైకాలజీని విభాగించి స్టడీ చేయడం మొదలెట్టాడు. ఆడవాళ్ల ఆకర్షణ మేరకు ప్రవర్తించాలని ఎంతో ప్రయత్నం చేస్తున్నాడు. గోళ్లు తీసుకోవడం దగ్గర్నుంచి, తలకాయ దువ్వుకోడం వరకూ అప్‌టు డేట్‌గా పాటిస్తున్నాడు. సర్వసాధారణంగా ఆడ పిల్లలేం కోరుకుంటారో అన్నీ ప్రదర్శిస్తున్నాడు! అయినా ఛప్......, ఒక్కరూ ప్రేమించడము లేదు..........!!

ప్రేమించే వాళ్లందరి లాగా తనూ ప్రేమించాలనీ, తననూ ఒక సుందరాంగి ప్రేమించాలనీ పరితపించి పోతున్నాడు. తన లోపం లేకుండా ఇనడ్వాన్సు, బోల్డంత మందిని ప్రేమించి లిస్టులో అట్టే పెట్టి వుంచాడు. ఆ బోల్డంత మందిలోను ఏ ఒక్కరైనా అర, కాకపోతే పావిక కంటితో నన్నా చూస్తే ధన్యుడనై పోదును అనుకునేవాడు. ఇతని సంతృప్తికోసం వాళ్లు రెండు కళ్లూ విప్పారించి, చింతనిప్పులు కురిపించేవారు! ప్రేమారావు ఆ ఇష్మె బిడియస్థుడు. ఆడవాళ్లంటే మరీని. తాను బిడియస్థుడు కాదని అందరికీ తెలియ పర్చడానికి నానా హంగానూ చేసి, గుమ్మడికాయల దొంగలా దొరికిపోతూ వుండేవాడు.

'నాకు పర్సనాలిటీ వుంది, డబ్బుంది, దర్పముంది, చదువుంది, అన్నీ వున్నాయ్ గాని మడి లేదు. అందుకే నన్నెవ్వరూ ప్రేమించడం లేదు. పోని అందంగా లేనా అనుకుంటే,— పుట్టినప్పుడే దిలీప్ కుమార్‌లా వుండే వాణ్ణని అమ్మమ్మనేది. చిన్నప్పుడు దిలీప్ కుమార్‌లా వుంటే ఇప్పుడు కనీసం ఎల్విస్‌ప్రెస్లీలాగన్నా ఉండనా? ఎందు కుండను · ఉంటాను. వుంటా నేమిటి ఖర్మ, ఉన్నాను. సెలవుల్లో ఇంటి కెళ్లినప్పుడల్లా ఎంత ఉప్పు - ఎన్ని మిరపకాయలు? ఈ ఖర్చంతా అమ్మ వారికే ఎందుకు చేస్తుంది? నాకు దిష్టి తగులుతుందనే కదా! అయితేఏం? ఏం ప్రయోజనం? నన్నెవ్వరూ ప్రేమించడం లేదు. ఇదో పెద్ద డిస్క్వాలిఫికేషన్ అయి పోయింది.' అని బాధ పడేవాడు.

ఇక ఏమైనా సరే, జ్ఞానసంబంధాన్ని విడిపెట్టకూడ దనుకున్నాడు. స్థిర సంకల్పంతో, నీవే తప్ప ఇతఃపరం బెరుగ నంటూ కదలకుండా అతన్ని గట్టిగా పట్టుకున్నాడు.

ఎదురింట్లో నిమ్మి అనే అమ్మాయి ఉంది. ఆ అమ్మా యెప్పుడూ ప్రేమారావునే వాలుచూపులు చూస్తూవుంటుంది. ప్రేమా రావది కనిపెట్టక పోలేదు. పోనీ, ఆ అమ్మాయిని ప్రసన్నానికి ప్రేమిద్దామా అని కొన్ని రోజు లనుకున్నాడు. కాని, నిమ్మి అతన్నెప్పుడూ అరకంటితో తప్పితే పూర్తి కళ్లతో చూసిన పాపాన పోలేదు! మెల్లకన్నైనాకుండా దానికసలు పర్సనాలిటీవుండి చావలేదు. అలాంటిదాన్ని ప్రేమించకుండా వుంటేనే మంచిది, అనుకుని ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నాడు.

జ్ఞాన సంబంధం ఒక చక్కని ఉపా

యారి చెప్పాడు. 'నిమ్మిదగ్గరున్నంది ప్రేమ పాఠాలు నేర్చుకుని వరసగా మెట్లెక్కు' అని ప్రబోధించాడు. ఈ సలహా ప్రేమారావుకి నచ్చింది.

నిమ్మి అతనివంక తదేకంగా చూస్తున్న అదను కనిపెట్టి ఎలాగో ధైర్యం కూడ తీసుకుని జ్ఞానసంబంధం చెప్పినట్లు అక్షరాలు గుర్తు తెచ్చుకుని, అరచేతిని ముద్దుపెట్టుకుని, దానిని గాలిలోకి వూదేశాడు. వాయు సందేశంతో దానిని నిమ్మికి చేర్చాలని అతని ఉద్దేశం! ఏం జరుగుతుందోనని ఎదురు చూశాడు.

మధ్యలో పిట్టగోడ అడ్డు. ఆ గోడకు పిడకలు చరుస్తున్న అప్పలమ్మ ఆ వాయు సందేశాన్ని అందుకుంది! అందుకుని ఎన్ని వగలు పోయింది! ఎంత వయ్యారం ఒలకబోసింది! అమ్మబాబోయ్......! ప్రేమారావు మళ్ళీ అటు తిరిగి చూస్తే ఒట్టు. నిమ్మి ప్రేమారాయుణ్ణి కక్కడితో నీళ్ళ ధారాగిరి ఇచ్చేసుకున్నాడు. జ్ఞానసంబంధాన్ని పట్టుకుని పెద్ద పెద్ద బరువైన మాటలు ఉపయోగించి తిట్టాడు. అంత జరుగుతున్నా ప్రేమారావుకు తెలియకుండా నవ్వుకున్నాడు జ్ఞానసంబంధం.

మొన్న సిటీ బస్సులో మరో విచిత్రం జరిగింది. బస్సులో జనం నిండుగా వున్నారు. సర్వ సాధారణంగా ప్రేమారావు లాంటి యువకులందరూ బస్సు బాగా నిండిన తర్వాత ఎక్కడం పరిపాటి. అలా నిండేదాకా సిగరెట్లు కాలుస్తూనో వచ్చే పోయే స్త్రీలను చూసుకుంటూనో, పిచార్లు కొడుతూనో సరిగ్గా బస్సు బయలుదేరే సమయానికి గిలగిలాడుతూ ఎక్కేస్తారు. సౌఖ్యమైనంత జాప్యం చేసేందుకే ప్రయత్నిస్తారు. (గమనిక: మద్రాసు బస్సుల్లో ఆడవాళ్ళ సీట్లు వెనుక వుంటాయి!) కండక్టర్లకిదేం కొత్తకాదు. కసిరినంతా కట్టుగట్టి 'పుళ్ళ పోంగో, పుళ్ళపోంగో' అనే హెచ్చరికలు రుద్ది వెనకాల నిలబడ్డ మగాళ్ళమీద అసూయతో ముందుకు గెంటేస్తుంటారు!

ప్రేమారావు కూడా వుళ్ళా పోయి మళ్ళీ వెనక్కి తిరిగి చూశాడు. వెనక సీట్లో అతనికి బాగా నచ్చిన అమ్మాయి ఒకర్తె కూచుంది. నచ్చింది అంటే రంభా వూర్వశిల్లాంటి అమ్మాయనికాదు,

అతని వైపు వలపు చూపు చిలకరించింది, అందులో ఆ అమ్మాయి వంటి అందమైన వాళ్ళ బస్సుల్లో తేరని భావార్థం! ఆ అమ్మాయలా చూసినప్పుడు ప్రేమారావు మొదట్లో అనుమాన మొచ్చి జుట్టు, కాలరు సరి చేసుకుని నిలబడ్డాడు. ఇంకా అలానే చూడసాగిందా అమ్మాయి. ప్రేమారావుకు ఎక్కడలేని ఉత్సాహం వచ్చేసింది. అతని వెనక నిలబడ్డ ఒక 'స్ఫురద్రూపి' ప్రేమారావు తలను కొంచెం ప్రక్కకు

నెట్టాడు. తన్మయత్వంలో వుండడం వల్ల అతని ఏగడ్డమో చితక్కొట్టి వుంటానని 'సారీ' చెప్పుకున్నాడు ప్రేమారావు. చిరుదరహాసం ఒలకబోసిందా సుందరాంగి. తన 'సిక్స్‌సెన్స్'ను చూసి అనుకున్నాడు ప్రేమారావు. ఆ అమ్మాయి చిరుదరహాసానికి ప్రతిగా తను కూడా ఒక చిన్న సుమారైన అట్టహాసం చేశాడు. ఆ అమ్మాయి, మొహం ముడుచుకుని చురుక్కున చూసింది. ప్రేమారావు బిక్క చచ్చి పోయాడు. ఇంకా నయం, గోల చేయలేదు, అనుకున్నాడు. ఇందులో గోల చేయడానికేముంది? అయినా చేస్తే ఏంచేస్తాయి? నేనేం చేయలేదంటే సరిపోదు అని సరి పుచ్చుకున్నాడు. ఆ అమ్మాయి వూరుకోవాలా? మొహమంతా మోహంతో నింపి మళ్ళీ నవ్వింది. ఈసారి ప్రేమారావుకు భలే కోప మొచ్చింది. గోముగా నవ్వింది ఆ అమ్మాయి, 'చాల్లెద్దురూ మహా కోపం!' అన్నట్టుగా. ప్రేమారావు అంసయి పోయాడు. ఎవరూ ఏరుకోకుండా నవ్వు ఒలకబోస్తూ అలానే కొంతదూరం వచ్చాడు. అప్పుమానం నవ్వు రాలేదు. లోలోపల దిగులు, ఎక్కడ హెచ్చు దాటి పోతుందోనని!

ఆ అమ్మాయిని వెంటాడాలను కున్నాడు. మొదట్లో ఏం మాటాడాలో, అలాంటి సిట్యుయేషన్ వచ్చినపుడు ఎలా వ్యవహరించాలో జ్ఞానసంబంధం కాచి వడ బోశాడు. 'మిమ్మల్ని ఎక్కడో చూసి నట్టుందే' అని కదల్చి చెప్పాలి. తరువాత పొరపాటయినందుకు మన్నించమనాలి. . అమ్మాయి సంబరపడుతుంది. ఇంత మంచివాడని అమాంతం ప్రేమిం చేస్తుంది. ఇదంతా జ్ఞానసంబంధం చెప్పాడు. అది నెమరువేసుకుంటూ సర్వం మరచిపోయాడు. ఆ అమ్మాయి నవ్వుతున్నప్పుడు, ప్రేమ సుఖంలో దానికి లేక తబ్బిబ్బయి పోతున్నప్పుడూ, తను మామూలుగానే వుండిపోతే ఏం బావుం టుందని మొహం వొప్పెట్టినా నవ్వును అభినయించాడు.

ఆ అమ్మాయి దిగాల్సిన స్టాప్ సమీపించింది కాబోలు, దిగడానికి ఆయత్తమయింది. అలా పోయిగా చూస్తూ ఆహ్లాదంగా నవ్వుతూ దిగి పోయింది. ప్రేమారావుకు పిచ్చెక్కి నట్టయింది. ఈ అవకాశాన్ని జారవిడుచుకుంటే ఎట్లా? జన్మానికో శివరాత్రి అన్నట్టు ఇవ్వేళ్టికి ఒక మహా అందమైన అమ్మాయి ప్రేమించడం తటస్థించింది. ఇంత చక్కటి అమ్మాయిని, ఇంత చక్కటి అవకాశాన్ని విడిచి పెట్టుకోవడం బుద్ధిమంతుల లక్షణము కాదని జ్ఞానసంబంధం అంటాడు. అందుకని, బస్సు కదుల్తున్నా గబగబా దిగి బోర్లా పడ్డాడు. లేవగానే అతను చూసిందేమిటని? ఎవరితోనో చేయి కలిపి కులాసాగా నవ్వుతూ నడుస్తుందా అమ్మాయి! ఆ నడుస్తున్నవాడు కూడా

వివరో కాదు, తన చేత సారీ చెప్పించుకున్నవాడు!

'బ్రూట్......' అని తిట్టుకున్నాడు.... 'డర్టీ గూస్'...... అని విసుక్కున్నాడు. చంటి పిల్లాడి తాయిలాన్ని కాకెత్తుకు పోతే ఎంత గట్టిగా ఏడుస్తాడో అంత గట్టిగా లోలోపల ఏడ్చుకున్నాడు. ముందు తనే గమనించి వుంటే ముఖం పీక్కుపోయి తల నొప్పించుకునే వాడు కాడు. ఈ పడతుల వేటలో ప్రేమ దక్కలేదు సరికదా, బస్సు కదుల్తుండగా దిగి పోయినందుకు కండక్టరు చేత చివాట్లు దక్కాయి!

ఆ తర్వాత, ప్రేమారావు మరింత దిగులుతో కుళ్ళి పోసాగాడు. 'ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్సు' అతని చుట్టూ గూడుకట్టి అతన్ని పీడగడం ప్రారంభించింది.

'ఛ......, నాకేం చాతకాదు. శుద్ధ దద్దమ్మని. వూళ్ళో వాళ్ళంతరూ ప్రేమిం చేస్తున్నారు. ప్రతీ అడ్డమైన వాడూ, నిలువైనవాడూ ప్రేమించేస్తున్నాడు. కళ్ళెదుట సుబ్బారావు చిట్టెమ్మ నెగ లేసుకు పోయాడు, రామమూర్తి మీనా మెళ్ళో తాళి గట్టేశాడు, వెంకట్రావు మట్టుకు వెంకట్రావు సీతని చేజిక్కించుకున్నాడు, కాంతా కనకాల సంగతి సరేసరి, అర్ధనారీశ్వరుళ్ళా ఎప్పుడూ కలిసే తిరుగుతుంటారు. చలం మట్టుకు ఏంచేశాడు పైకి చూస్తే పట్టె వాజెమ్మలా వుంటాడు. నిర్మలతో కలిసి ఇంగ్లీషు సినిమాకు వచ్చాడు. ఏం ఖబుర్లు, ఏం ఖబుర్లు! ఆ చచ్చు సన్నాసికీ నిర్మలకీ పోలికెక్కడా? చేతులు తిప్పుకుంటూ వాడితో నిర్మల ఒకటే గుసగుసలు ఒకటే గుసగుసలు. తను హాలు వరండాలో కూర్చుంటే, వాళ్ళను చూసి తను సిగ్గుపడాలని, కుంచించుకు పోవాలని, అవమానంతో, కృంగి కృశించి నశించి...... పోవాలని నిర్మల రెక్క పుచ్చుకుని తనొసురుగుండా అటూ యిటూ ఎన్నిసార్లు పచార్లు చేశాడు! తను పట్టించుకోనట్టు, గమనించనట్టు నటించాడు. వాడూరుకోవాలా? అబ్బే, కావాలని దగ్గర కొచ్చి పళ్ళికిలిస్తూ పలకరించాడు. నిర్మలను తనకు పరిచయం చేస్తాడా? అగ్నికి ఆజ్యం పోస్తాడా? హన్నన్నా..........! ఎంత గర్వం! ఎంత యిది! చూస్తే ఈనె పుల్లలా, గాలేస్తే ఎగిరిపోయేలా, రేవు కేసిన తాడిలా, నిటారుగా నిట్రాటలా వూగూగి పోతూ వుంటాడు, వాడికీ ప్రేమేనా? ప్రేమంటే ఎంత చవకై పోయింది! ఏదీ, తన దగ్గర కొచ్చేసరికి బ్లాక్ మార్కెట్లో కూడా దొరకనంత కరువై పోయింది! అసలు, ఇలాంటి వాళ్ళంతరూ ముందస్తుగా ప్రేమించేస్తుండడం బట్టే, తనదాకా వచ్చేసరికి అయ్యవారి నట్టిల్లులా తయారయింది. దేశమంతా గొడ్డుపోయింది స్మీ........!!

— అలా మనోవేదనతో సతమత మవుతూ కూర్చున్న ప్రేమారావు ముందు నుంచి, ఒక హనుమంతరావు, మరో హనుమాయమ్మ చెట్టా పట్టా లేసుకుని ఇకయికలు పకపకలతో అతన్ని వెక్కిరిస్తున్నట్టుగా డ్యాన్సు చేస్తూ వెళ్ళారు.

వళ్ళు మండి పోయింది ప్రేమారావుకు. చేతులో సిగరెట్టు నేలకేసికొట్టి కాఫీ హోటల్లో చొరబడ్డాడు. అక్కడా అంతే, ఎన్నో జంటలు, ఎన్నో గుసగుసలు! అదృష్టం కొద్దీ, ఆ హోటలు సువిశాలంగా వుంటుంది గాబట్టి సరిపోయింది. ప్రేమారావు సరాసరి వెళ్ళి, నన్ను ముట్టుకోకు నా మాలకాకి అన్నట్టుగా ఎక్కడో పక్కని కూచున్నాడు. ప్రొద్దున్న కాఫీ తాగిన తర్వాత ఆలోచనకు ఉపక్రమించిన మనిషి, ఆలోచన తెగకుండాగా భోజనం వేళ మించి పోయినందుకు చింతించాడు. మళ్ళీ కాఫీ తాగి, చెయిన్ స్మోకింగ్ మొదలెట్టాడు. ఇదివర కతనికి సిగరెట్లలవాటు లేదు. 'పొగ తాగనివాడు దున్నపోతై పుట్టున్, ఆ పిల్లలు ముఖమెత్తరు — చూడర్' అని, జ్ఞానసంబంధం బలవంతాన నేర్పించాడు. పెట్టెలో వున్న ఇరవై సిగరెట్లూ అయిపోయినా ఆలోచనకు ఒక రూపమంటూ ఏర్పడలేదు.

ఇట్లు, ప్రేమారావు దీర్ఘాలోచనా తత్పరుడై చింతాక్రాంతుడై ఉండగా 'సన్‌లయిట్' వచ్చి ఎదురుగా కూచుంది. (సూరేకాంతానికి ప్రేమారావు పెట్టిన ముద్దుపేరు సన్‌లయిట్) కూచొన్నట్టు కూడా అతను వెంటనే గమనించలేదు. సిగరెట్టు చేతిని కాల్చినప్పుడు ఎదురుగా సాక్షాత్కరించిన దేవతను చూసి ఉక్కిరి బిక్కిరై పోయాడు.

సూరేకాంతం అరవ పిల్ల. అలాగని జ్ఞానసంబంధం చెప్పాడు. ప్రేమారావు సూరేకాంతం గురించి అడిగినప్పుడు జ్ఞానసంబంధం ఇంకో విన్నెప్పి వివరా లిచ్చాడు. అందులో ప్రేమారావుకు నచ్చనివే ఎక్కువ వున్నాయి! నచ్చిన వాటినే ఎన్నుకున్నాడు ప్రేమారావు. దనిక్కారణం లేకపోలేదు. సూరేకాంతం చాకులా వుంటుంది. అలాగని జ్ఞానసంబంధంతో చెప్పాడు. 'వాళ్ళ బాబు బాకులాంటివాడు. ఖంపేస్తాడు. తెలిస్తే ముక్కలిరగ తంతాడు' అని భయపెట్టాడు! జ్ఞా. సం.

ప్రేమారావు వీధివెంట నడుస్తూ సూరేకాంతాన్ని ఎన్నోసార్లు చూశాడు, ప్రేమించాడు కూడా. అతని దృష్టికి అందీ,— అందం, అంగీకారం వున్న పిల్లనల్లా అతను ప్రేమించాడు. ఇనస్వాన్స్ జాబితాలో చేర్చుకున్నాడు. అందుకే 'కాన్సన్‌ట్రేషన్' పోయింది. 'ఒకే అమ్మాయి మీద మనసు లగ్నంచేసి వుంచితే ఆ అమ్మాయిని ప్రేమించడం తేలిక. ఆ అమ్మాయీ ప్రేమిస్తుంది. —అంటూ రేటిపతి గురించి గంటా రెండు కాఫీల ఉపన్యాసం ఇచ్చేవాడు. జ్ఞా. సం. అప్పటినుంచి అలానే చేద్దామని అతి కాన్సన్‌ట్రేషన్‌తో ప్రయత్నించాడు. ఏదో ఒక అడ్డు. తనవల్ల కాలేదు. వారం రోజులు తదితరుల్నెవర్నీ దృష్టిలో వుంచుకోకుండా ఏకాగ్రతతో ఒకే అమ్మాయి మీద మనసు లగ్నం చేయడం బహుకష్టం అనిపించింది. నిరాహారదీక్ష నన్నా సహించగలను దాని ఇలా నిరామయంగా వుండలేనని నిశ్చయించుకున్నాడు. ఒకటిరెండు రోజులు అలా లగ్నం చేసినా, తను ఏకాగ్రతోపాసనలో వుండగానే ఆ అమ్మాయికి లగ్నం పెట్టేసుకోవడమో, మరొకరితో విహరించడమో, లేదా లేచిపోవడమో, అతని కళ్ళెదుటే జరిగిపోతూ వుండేది. సహానానికి ఒక హద్దంటూ వుండాలా? తత్ఫలితంగా జ్ఞానసంబంధానికి ఇన్నిన్నేట్లు ఉత్తికారం అనిపించి, అంతకుమించిన, చివాట్లు పెట్టేవాడు!

అయితే ఇప్పుడీ పిల్ల ఒంటరిగా ఎందుకొచ్చినట్టు? ఆడపిల్లలు తోడులేకుండా ఆ హోటలుకు రావడం మొదటిసారిగా చూస్తున్న అతనికి సందేహం తోసుకొచ్చింది. అందులోనూ ఎక్కడా చోటులేనట్టు తనకెదురుగానే కూర్చున్నందుకు మరీ ఆశ్చర్య

ప్రేమారావు కథ

పోయాడు.

ఎట్టకేలకు ధైర్యంచేసి, ప్రేమించిన జీవితాలో ఏదో ఒక సంఖ్యలో వున్న సూరే కాంతాన్ని ఎగాదిగా చూశాడు. సూరే కాంతం చాలా గడుసుపిల్ల. చూస్తేనే తెలుస్తుంది.

సూరేకాంతం అతన్ని గమనించింది. వాల కం కనిపెట్టి, ఫర్వాలేదు, కాస్సేపు, కూచుంటాడులే అని నిర్ధారణ చేసుకుని, గమనించనట్టూరుకుంది. పర్సు తీసి అం దులో సగంరాసిన కాంబుతాన్ని బయటికి తీసి ఏదో రాసుకోవడం మొదలెట్టింది.

సర్వర్ వచ్చాడు. 'కాఫీ' అంది సూరే కాంతం. ప్రేమారావు కూడా కాఫీ, అన్నాడు. తెల్లబోయాడు సర్వారావు ఎన్నిసార్లు తాగుతావు? అన్నట్టుగా చూశాడు. 'నీ పని నువు జూసుకో, లేదా బిజినెస్ పాడు చేస్తున్నావని మీ మేనేజర్‌తో చెబుతా' నన్నట్టుగా చూశాడు ప్రేమారావు. కిక్కురు మనకుండా వెళ్ళిపోయాడు సర్వారావు.

సంభాషణ ఎలా మొదలుపెట్టాలా అని లోలోపల తర్జనభర్జన చేసుకుంటూ జ్ఞానసంబంధాన్ని స్మరించుకొంటూ కూర్చు న్నాడు. ఇలా ఉపేక్షిస్తే, మధ్యలో ఏ గ్రద్ద యినా తన్నుకోపోడానికి అవకాశముంటుంది గనుక జ్ఞానసంబంధం ఉపదేశించిన పంచా క్షర మంత్రాన్ని అమలు పరుద్దామను కున్నాడు. ఒక్కొటి జ్ఞాపకం తెచ్చు కున్నాడు. మొదటిది వాతావరణం గురించి (ఆకాశం నీలంగా వుందనో, చెట్లు పచ్చగా వున్నాయనో... ఎక్సటరా) రెండవది — హోటళ్ళ పదార్థాల గురించి (నానమ్మ గారేల వంట దగ్గర్నుంచి తనకు స్వీటిష్టమో, హాటిష్టమో. ఎక్సెటరా) మూడ వది—మగవాళ్ల ప్రవర్తన గురించి ఆడ పిల్లల వైఖరిలో మగవాళ్ళ అధ్వాన్నం గాను అసభ్యంగాను ప్రవర్తిస్తున్నారు... స్త్రీకి స్వాతంత్రం ఉండలేరాలి.. ఎక్సెటరా నాల్గవది—సినిమాలు (ఇష్టమైన నటీ నటులు.. సెన్సార్ బోర్డును తిట్టడం.. ఎక్సెటరా) ఐదు— దేవుడూ దెయ్యమూ.. ఆ పైన నీలువెంట రాజకీయాలు. ఎక్సె టరా) ఈ 'వాహ సోమసిదే' పంచాక్షర మం త్రాన్ని సంభాషణలో జొప్పించడం, ప్రదేశ కాలమాన పరిస్థితులనుబట్టి మనో ప్రవర్తుల ననుసరించి, యిష్టాయిష్టా లను గ్రహించి, ఆ పైన హెచ్చవేతలూ తీసివేతలూ లాంటివి చేస్తుండాలని జ్ఞాన సంబంధం ఉవాచ. ఈ ప్రణాళికను ప్రవేశపెట్టే ముందు మరో ప్రయోగం చేయమన్నాడు.

అంచేత, గుచ్చిగుచ్చి సూరేకాంతం, కళ్లల్లోకి చూద్దామనుకున్నాడు. సూరే కాంతం కూడా అతని వేపు చూడాలిగా మరి! ఏక్షణాన్నయినా తనను చూడ్డాని కవకాశం వుంది. అందుకని ఇప్పట్నుంచి చూడ్డం మొదలెట్టాడు. అలా తీక్షణంగా చూడ్డంతో కంట్లో కారం పోసుకున్నంతగా మంటలు లేచాయి. అయినా శక్తిని పుంజు కుని కళ్ళు ఇంతలింతలు చేసుకుని అని మేషంగా చూడసాగాడు. ఫలితంగా, కళ్లల్లో నీళ్లు తిరిగాయి. ఎంత దాచుకుందామన్నా ఆగలేదు. కళ్ళు మూసీమూయ్యగానే, సర్వర్ తెచ్చి, బల్ల మీద తనకు తెలియకుండా ఉంచిపోయిన కాఫీలో కన్నీటి చుక్కలు, బొటబొటా పడ్డాయి.

ప్రేమారావు సూరేకాంతాన్ని చూస్తు న్నంత సేపూ ఏదో రాస్తూనే వుంది. సమ 'యానికి అతను కళ్ళొత్తుకొంటున్నప్పుడే తలెత్తి చూసింది. ఇంక అతని అవస్థ చూడాలి.., చచ్చినంత పనైంది.

అట్లు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న ప్రేమారావును చూసి జాలిపడింది సూరే కాంతం! పాపం, పోయినవాళ్ళు గుర్తొచ్చి వుంటారనుకుంది. సానుభూతిగా చూసింది.

"హలో.!" అంది ఇంగ్లీషులో.

గబగబా కళ్ళు తుడిచేసుకుని, వణుకు తున్న చేతులతో కాఫీకప్పు నోటి దగ్గరుంచుకో బోయాడు ప్రేమారావు.

నో..నో.. అది స్పెషల్ టియర్స్ కాఫీ. ఇది తీసుకోండి." అంటూ తన కప్పును అతని చేతిలో పెట్టింది.

ప్రేమారావు ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. తన అదృష్టాన్ని అభినందించు కుంటున్నాడు. తెల్లగా పాలనురగలా నాజూగ్గా, జాజిమొగ్గలా వున్న సూరేకాంతం తనను ప్రేమిస్తోంది! ఎంతదృష్టం, ఎంత దృష్టం!! తామింక చేయిచేయి పట్టుకుని అందరిల్లోనూ తిరుగుతారన్నమాట! చలం దగ్గర కెళ్లి కరచాలనం చేస్తాడు. చూ ద్రా కుంకా, ప్రేమారావంటే ఏంటనుకున్నావ్.. అన్నట్టు చూస్తాడు! అందరూ అసూయ పడుతూ వుండగా ఇద్దరూ కలిసి విలాసంగా తిరుగుతారు! రేపటి నుంచి షికార్లు ఎల్లుండి నుంచి సినిమాలు, ఆ తర్వాత పె..!

అక్కడి దాకా వచ్చిన ఆలోచనకు బ్రేక్ పడింది. సూరేకాంతం గురించి ముందుగాతే ఆరాతీసి ఇనద్వాన్పుగా ప్రేమించేసి వుండడం వల్ల అతనికిప్పుడెంతో హాయిగా వుంది. వాళ్ళు అరవ వాళ్ళయినా తెలుగుకొద్దిగా వస్తుందని చెప్పాడుగా జ్ఞానసంబంధం. ఫరవాలేదు. అంతగా అయితే అమ్మానాన్నా కాదంటారు. ఆతర్వాత తనే త్యాగం చేసేసి యిల్లూ వాకిలీ వదిలి సూరేకాంతంతో, వేరుండిపోతాడు. అదో ఆనందం! సూరే కాంతాన్ని ప్రేమించిన సూరేకాంతుడు. అంతగా తనను కోరుకుంటున్నప్పుడు ఆమాత్రం చాగం చేయకపోతే ఎట్లా...?" అని తనను తాను సమాధానపరుచుకొన్నాడు.

"కాఫీ అంతా వళ్లో వలకబోసు కున్నారు!" అందామె చక్కని ఇంగ్లీషులో.

అప్పటిగ్గాని తన పరిస్థితి అర్థం కాలేదు. ఉలిక్కిపడి లేచి దులుపుకున్నాడు. అయినా తడిచిపోయి అసహ్యంగా తయారై యింది. జేబురుమాలు కప్పుకున్నాడు.

మర్యాదగల పిల్ల, అందుకే సూరే కాంతం నవ్వలేదు, ప్రేమిస్తే ఇలాంటి పిల్లనే ప్రేమించా లనుకున్నాడు. సర్వారావు బిల్లుతో ప్రత్యక్షమై మరో రెండు కాఫీ లకి ఆర్డరు తీసుకుని, ఆశ్చర్యపడి, ప్రేమా రావు మరోసారి కొప్పడేలోగా అదృశ్యమై పోయాడు.

"ఐయామ్ సారీ.." అంది సూరేకాంతం.

ఎంత చక్కని గుణం..! కాఫీ వలక బోసుకున్నది తాను. అయినా సారీ చెబు తోంది. ఎంత మంచిపిల్ల! ప్రేమిస్తే యిలాంటి పిల్లనే ప్రేమించాలి.. అను కుంటుండగా..

"మిమ్మల్ని హోటల్లో చూసే నేనూ వచ్చాను." అంది సూరేకాంతం.

అలా అన్నప్పుడు చాలా [illegible] వుంటానని తర్వాత అనుకున్నాడు ప్రేమారావు. లేకపోతే సర్వర్ మరోసారి రెండుకప్పుల కాఫీ తెచ్చి వుండడు!?

"అసలు మిమ్మల్నెప్పటి నుంచో కలు కుందామనుకుంటున్నాను.. అయినా సమయం సందర్భం సమకూడలేదు."— ఇది సూరేకాంతం ఇంగ్లీషుకు తెలుగు.

ప్రేమారావు ఉబ్బితబ్బిబ్బయిపోయాడు. అతని సంతోషానికి మితం లేకుండాపోయింది. గాలిలో ఎగిరిపోతున్నట్లనిపించింది. అలా అలా మేఘాల్లో దోబూచులాడుతున్నట్లు, చంద్రుడితో సరాగాలాడుతున్నట్లు పారవశ్యం చెందుతున్నాడు. తానసలు కుర్చీలో కూర్చున్నాడా అని అనుమానం వచ్చింది. కాళ్ళు దబదబా నేలకేసి కొట్టాడు. 'అబ్బా' అని సూరేకాంతం బాధగా ఎందుకు మూలిగిందో అతనికి అప్పటికీ తెలియదు!

సూరేకాంతానికి సమాధానం చెప్పడానికి గొంతులో నుంచి మాటలు పైకి రావడం లేదు. గుటకవేసి మాటల్ని మింగేస్తున్నాడు. అతని ముఖ కవళికల్ని బట్టి ఆమె సమాధానం వూహించుకుంటూ వుంది!

అదే సమయానికి జ్ఞానసంబంధం అక్కడికొచ్చాడు. ప్రేమారావు భుజం తట్టి కుదిపాడు. ప్రేమారావు కంగారుపడి, తేరుకుని వెలుగుతున్న కళ్ళతో గర్వంగా చూశాడు, చూడవోయ్ నా ప్రతాపం, అన్నట్టు. 'కూర్చో..వస్తా. పనుంది' అన్నాడు పొడిగా నిర్లక్ష్యంగా.

సూరేకాంతం రెప్ప వేయకుండా జ్ఞానసంబంధాన్ని చూస్తోంది. కళ్ళు తుడుచుకుంటూ వెళ్ళిపోయి మూలనున్న బల్ల దగ్గర కుర్చీలో వెనక్కితిరిగి కూలబడ్డాడు జ్ఞానసంబంధం 'భగ్నప్రేమికుడిలా? వెధవ, ఓర్చుకోలేక, ఏడుపు!' అనుకున్నాడు ప్రేమారావు కసిగా.

జ్ఞానసంబంధం రావడంతోను, తమను చూడటంతోను ప్రచారమై పోతామని, సూరేకాంతం ఎక్కడ భయపడిపోతుందోనని. ''మరేం ఫరవాలేదు, నా డియరెస్ట్ వాడు, ఒకళ్ళ మాట పట్టించుకోడు, తన పనేదో తాను చేసుకుపోతాడు, ఎవరితోనూ ఏమీ చెప్పేరకం కాదులే..''అంటూ లోలోపల తిట్టుకుంటున్నా, - జ్ఞానసంబంధం సుగుణగణాన్ని సూరేకాంతం ముందుంచి, ఎవరితోనూ చెప్పడులే అనే భరోసా ఇచ్చి తృప్తిపడ్డాడు

''మీరూ తెలుగువాళ్ళేనా?'' అంది సూరేకాంతం వచ్చీ తెలుగులో ఆశ్చర్యాన్ని ప్రకటిస్తూ? (ప్రేమారావు తెలుగువాడు కాదని ఆమెకు ఎవరో చెప్పి వుండాలి!)

జ్ఞానసంబంధంతో మాట్లాడ్డంవల్ల తాను తెలుగువాడని కనిపెట్టేసింది. భలే చలాకి పిల్ల. అని లోలోపల సూరేకాంతం తెలివితేటల్నీ, మాటల్నీ అభినందిస్తూ ప్రేమిస్తే ఇలాంటి పిల్లనే ప్రేమించాలనుకున్నాడు ప్రేమారావు మరోసారి.

''అవును..'' అన్నాడు కొంచెమాగి.

''మీకూ తెలుగు వస్తుందని విన్నా..'' అన్నాడు ధీమాగా.

''ఎవరు చెప్పారు?''

''జ్ఞానసంబంధం, నా డియరెస్ట్ ఫ్రెండ్..''

''వోహో..''అంది సూరేకాంతం, అలా అన్నప్పుడు ఆమె ముఖం ఆనందంతో వెల్లివిరిసింది.

''మీకు తెలియదనుకుంటాను. ఇంకా మీ గురించి చాలా చెప్పాడు. చాలా తెలుసుకున్నాను'' అన్నాడు ఆనందం పట్టలేక.

చూశావా, నిన్నెప్పటి నుంచో ప్రేమిస్తూ జాబితాలో చేర్చుకుని దరఖాస్తు పారేసి వుంచాను. ఇన్నాటికి ఇంటర్వ్యూ దొరికింది అని అతని భావార్థం!

''చాలా థేంక్స్..'' అంది సూరేకాంతం.

థేంక్స్ ఎందుకు చెప్పిందో ముందు ప్రేమారావుకు అర్థం కాలేదు. ఇంత ఇన్ఫర్మేషన్ ముందుగా సంపాయించి తెలివిగా ప్రేమాయణం మొదలుపెట్టినందుకు అభినందిస్తోందని సర్దుకున్నాడు. అమితానంద భరితుడయ్యాడు.

''ఫ్రెండ్షిపంటే అలా వుండాలి. ఇలా నారాయణమ్మలా తలో ఒకదారి అయితే సంఘీభావం ఎక్కడుంటుంది చెప్పండి. ఒకళ్ళనొకళ్ళు బాగా అర్థం చేసుకుని, తనువులు వేరైనా మనసులు ఒకటేలా అన్నట్టుండే వాళ్ళే సిసలైన మనుషులు. ప్రపంచమంతా సర్వమానవ సమానత్వం అనే ఆదర్శం మీద నడుస్తోంది. పాకిస్తాన్, చైనాల్లాంటి వాళ్ళు నియమాల్ని ఉల్లంఘిస్తున్నారనుకోండి. అటువంటి వాళ్ళని వేరుపురుగుల్లా ఏరిపారేయాలి. అప్పుడు నేషనల్ ఇంటిగ్రేషన్ బలపడుతుంది.



మెక్లీన్స్

యొక్క జలదరించే రుచితో మీ నోరును పరిశుభ్రపరుస్తుంది



మెక్లీన్స్ 3 విధాల పనిచేస్తుంది!

1 శుభ్రపరుస్తుంది పళ్లను పుచ్చేలా చేసే ఆహార అణువులను తొలగిస్తుంది.

2 తెల్లగా చేస్తుంది పళ్లమీద పసుపుపచ్చ పొరను తీసివేసి పళ్లను మెరిసేలా చేస్తుంది.

3 రక్షణ కలిగిస్తుంది. మీ పళ్లను, పనుచిగుర్లను ఆరోగ్యవంతముగాను గట్టిగాను వుంచి వాటికి రక్షణ కలిగిస్తుంది.

అతి తెల్లని పళ్లకు-మెక్లీన్స్

MTP-1-P-1-65/66 TL

ప్రేమారావు

శాంతి జీవనానికి నాందీవాచకం అవుతుంది! విదేశీ సహాయం లేకుండా మనదేశ ఆర్థిక పరిస్థితి బాగుపడుతుందంటారా? ప్చ్... ఒక దేశానికి మరో దేశం సహాయం కావాలి. ఒక మనిషికి మరో మనిషి సహాయం కావాలి. అందరూ సౌభ్రాతృత్వంతో ముందడుగు వేయగాలి. అభ్యుదయం సాధించాలి. దేశం పురోగమనానికి మెట్లెయ్యాలి. స్నేహశీలత, సోదరభావం, పరోపకార పరాయణ ఉన్నవాళ్ళంటే నేను పడి ఛస్తాను..! ఇహిహి.. మీరూ అలాంటి వాళ్ళనని ఇప్పుడే తెలుసుకుంటున్నా." అని నో..సిగ్గుపడిపోయింది సూరేకాంతం.

ఇంత లావుపాటి ఉపన్యాసంలోను ప్రేమారావుకు ఒక్కముక్క కూడా అర్థం కాలేదు. సూరేకాంతానికి పొలిటిక్స్ దగ్గర్నుంచి అన్నిరకాల వివేకమూ, జ్ఞానమూ వుందని ఆ వుపన్యాస సారంశంగా ఎంచుకుని ఇంత పరిజ్ఞానమున్న పిల్లనెవ పెళ్ళాడి తీరాల్సిందే... అనుకొన్నాడు.

ఇప్పుడు ఏదో సమాధానం చెప్పాలి. ఉపన్యాసం బాగుందనాలి. భలే ఫస్ట్గా మాట్లాడారనాలి. ఇందిరాగాంధి అంతటి దానివవుతావనాలి. లేకపోతే బాగుండదు.

"మీరు నాకు ఎప్పటి నుంచో తెలుసు మీరు అరవవాళ్ళే.."

"వ్వాట్..?"

"అయామ్సారీ.!"

అసలు ప్రేమారావు మాట్లాడుదామనుకున్నది వేరు. స్వాధీనం తప్పిన నోరు జారింది వేరు.

"అదేలెండి.. మీరు పుట్టింది మద్రాసులోనేనని.. మీకూ తెలుగు వస్తుందని.. నాకు ముందుగానే తెలుసు. జ్ఞానసంబంధం నాకంతా చెప్పాడు. చెప్పండి, మీ కెటువంటి సహాయం కావాలన్నా చేయడానికి సిద్ధంగా వున్నాను. మీ కోసం.." ఒక్కగుక్కలో మాట్లాడేవాడు, జ్ఞానసంబంధ పేరొచ్చినప్పుడు ఒత్తి పలుకుతూ.

"ఆ బ్రాట్, జ్ఞానసంబంధానికి నా విషయమెలా తెలుసు?" అని మధ్యలో ఒక్క సారంటుందేమో సంబరపడిపోదును అనుకున్నాడు. కాని అలా అనకపోయేసరికి నిరుత్సాహపడ్డాడు. అరవవాళ్ళని అంటు

న్నప్పుడు ఆమే అలా అరవడానికి కారణ మేమిటో మాత్రం అతనికి బోధపడలేదు.

"మీ మంచి తనం నాకు తెలుసు. మీమీద నమ్మకం వుంది. అందుకే ఇవ్వేళ ధైర్యంగా వచ్చి మిమ్మల్ని కలుసుకోగలిగాను. మీరింత మంచివారని, సహాయపరులని ముందుగానే తెలిసి వుంటే ఎప్పుడో వచ్చి కలుసుకుని వుండేదాన్ని. అనవసరమైన భయంతో వెనకా ముందూ ఆడి, కాలాన్నంతా వ్యర్థం చేసుకున్నాను. అందుకిప్పుడు ఎంతో చింతిస్తూన్నాను. పోనీలెండి గత జలసేతు బంధనమ్..! నేను.. మిమ్మల్ని.. మిమ్మల్ని.." అంటూ ఏదో చెప్పబోయి, అమాంతం సిగ్గుపడిపోయి, ఇక నోటితో చెప్పలేక, ఇప్పటి వరకు రాసి ముగించిన కాయితాన్ని అతని చేతుల్లో పెట్టింది.

షాక్ నుంచి తేరుకుని, ఒకవైపు తెల్లబోతూ, మరోవైపు ఆనందాశ్చర్యాల్లో మునిగిపోతూ, కలో, వైష్ణవమాయో తెలియని అయోమయ అవస్థలో వున్న ప్రేమారావు, యాంత్రికంగా కాయితాన్ని విప్పి అందులో అక్షరాలు కనిపించక పోవడాన్ని చూసి హాచ్చర్యపోయాడు.

కాయితంలో సూరేకాంతం తప్పితే ఒక్కక్షరం కూడా లేదు!

"చదవండి.. మనసులు తెలుసుకున్న తర్వాత మనలో మనకి భేదాలేవిటి?" అంది, సూరేకాంతం జ్ఞానసంబంధాన్ని కనిపెడుతూ, ప్రేమారావుతో మాట్లాడతున్నా ఆమె రెండు కళ్ళూ జ్ఞానసంబంధాన్నే అతుక్కుపోయాయి!

అప్పటికి, కాయితంలో సూరేకాంతం మాయమై, అక్షరాలు కన్పించాయి. ఒక లైను చదివి, అమాంతం సిగ్గుతో ముడుచుకుపోయాడు ప్రేమారావు.

"ఫరవాలేదు చదవండి, పూర్తిగా చదివేయండి, అప్పుడుగాని నేను ఎన్నాళ్ళుగా పరితపిస్తున్నానో అర్థంకాదు!.." అని ప్రోత్సహించింది.

అది లవ్‌లెటర్. అందులోని ఒకో అక్షరమూ ప్రేమారావును ఏదోఏదో చేసేస్తోంది. మన్మథుడికి పంచబాణాలు అన్నది శుద్ధ అబద్ధం. పుత్తరంలో వున్న అక్షరాలన్నీ మన్మథబాణాలే! —

"ప్రియతమ్,

ఇంత ధైర్యం చేసినందుకు మన్నించండి. ఏ ఆడదీ ఎదురుబడి మిమ్మల్ని ప్రేమిస్తున్నానని నోటితో చెప్పలేదు.. మీరు రోజూ మహా హిరంపకే వెళ్తూవస్తూ వున్నారు. మీరు గస్తీ తిరుగుతున్న సమయానికి గుమ్మం దగ్గర నిలబడి మీ కోసం నేను ఎదురు చూస్తూ వుండడం, అదే పనిగా మీరు చూపులు బాణాల్ని విసురుతూ వుండడం, మీ చూపుల్లోని అంతరార్థం, ఆతర్వాతి పరమార్థం నేను గ్రహించకపోలేదు. నేను మిమ్మల్ని ఎన్నాళ్ళనుంచో ప్రేమిస్తున్నాను. ఎంత గట్టిగా ప్రేమిస్తున్నానూ అంటే దానికి ఉదాహరణ లేదంటే నమ్మండి. మీ నడవడిక ద్వారా మీరూ గట్టిగానే ప్రేమిస్తున్నట్టు అర్థం చేసుకున్నాను. మీ ఎదురింటి మీనా మీతో మాట్లాడుతుందిటగా. మీ గురించి అన్ని విషయాలు నాకు చెప్పిందది. మీ ముందుకు వచ్చి నా ప్రేమ సంగతి వెల్లడించి మీలో కలిసిపోవాలని ఎన్నాళ్ళనుంచో ఉవ్విళ్ళూరుతున్నాను. అమ్మానాన్నల అడ్డెల్లో వున్న నాకా అవకాశం ఈనాటికి గాని చిక్కలేదు. అయినా నోటితో చెప్పలేక ఈ ఉత్తరం ద్వారా నా ప్రేమను వ్యక్తం చేస్తున్నాను. ఇవ్వేళ సాయంత్రం సరిగ్గా ఎడు గంటలకి బీచ్‌లో ఎదురు చూస్తుంటా. నిత్యమూ మిమ్మల్నే తలుచుకుంటూ ఆరాధిస్తూన్న నన్ను, నా ప్రేమను స్వీకరిస్తారు కదూ..!

మీ పేద పాదదాసి, సత్యసూర్య వీర వెంకట సూరేకాంతం" అని వుంది పుత్తరంలో.

ఇంకేముంది? ఆ నాటికి ప్రేమారావు అనే వాడు కూడా ప్రేమపాత్రుడైనాడని, పేరు సార్థకం చేసుకున్నాడని, అందరిలోనూ తలెత్తుకు తిరగ్గల్గుతాడని, చలంగాడికి సమాధానం చెప్పగలడని, కనబడ్డ ప్రతివాడికీ కాఫీలు పోయించక్కర్లేదని ఉబ్బితబ్బిబ్బయి పోయాడు.

తల పైకెత్తి, జ్ఞానసంబంధం తననే పరిశీలిస్తూ వున్నట్టు గమనించి, ఒకసారి సగర్వంగా తల విదిలించి, రెండు వేళ్ళతో అలా అలా సుతారంగా జుట్టు సవరించుకొని, చూడవోయ్ నా తడాఖా అన్నట్టు విజయవంతమైన చిరుదరహాసం పలకబోయి హుందాగా చూశాడు.

జ్ఞానసంబంధం మొహం మాడి చిన్నబోయింది. గడ్డం సరిచేసుకున్నాడు పాతో వనగా.

రోగం కుదిరిందనుకొంటూ మురిసి ఆనందించాడు ప్రేమారావు.

సర్వర్ తెచ్చిన కాఫీ తాగిన తర్వాత "ఇస్తారు కదూ..?!" అంది లేవబోతూ సూరేకాంతం.

"హ్హా..." అన్నాడు మెలితిరిగిపోతూ ముద్దుగా మొహన్ని కుదించిన ప్రేమారావు.

"అదిగో.. ఎలా కూర్చున్నాలో చూడండి. గుండె తరుక్కుపోతోంది. పవిత్రంగా ప్రేమించిన నేను నిర్దాక్షిణ్యంగా వూరుకుంటే ఏం బావుంటుంది చెప్పండి? ఆయన తీరు చూసే ఇవ్వాళ తెగించి, మీ ద్వారా ఈ లేఖ నందజేయాలని..." ఇంకా ఇంకా ఏదేదో రహస్యంగా చెప్పింది సూరేకాంతం.

ప్రేమారావు తల తిరిగిపోయింది.

ఆ తర్వాత—

సూరేకాంతం జ్ఞానసంబంధం వైపే తిరిగి పన్నుగా నవ్వడం, ప్రేమారావు చేతిలో ఉత్తరాన్ని చూపించి సిగ్గుతో మొహం చాటు చేసుకోవడం, సర్వర్‌కు మరో రెండు కప్పుల కాఫీకి ఆర్డరిచ్చి, రెండు పగిలిన కప్పుల వెలతో వెరసి మొత్తం వేసిన బిల్లును కౌంటర్‌లో చెల్లించి, ఎవరికీ తెలియకుండా జ్ఞానప్రకాశానికి 'టాటా' సిగ్నలిచ్చి వెళ్ళిపోవడం—ఇవన్నీ చిటికెలో జరిగిపోయాయి.

ప్రేమారావుకు ఇవేమీ తెలియదు.. అతను మనుషుల్లో లేడసలు.

జ్ఞానసంబంధం మెల్లగా ప్రేమారావు దగ్గరకొచ్చాడు. బిర్ర బిగుసుకుపోయిన ప్రేమారావు వేళ్ళలో నుంచి ఉత్తరాన్ని లాక్కుని చదువుకున్నాడు. అతని ముఖం చాపంతయింది. ప్రేమారావును గట్టిగా కవుగిలించుకోబోయి ఎదురుగా వున్న కాఫీని చూసి ఆగిపోయాడు. కాఫీని గడగడా తాగేసి, ప్రేమారావును గట్టిగా కుదిపాడు. ప్రేమారావు చివరికి ఈ ప్రపంచానికి తిరిగొచ్చాడు. వచ్చి,

"సూర్యేఖాంధం హరవ ఫిల్లారా???" అని నోరు చించుకుని ప్రశ్నించాడు.

ఇన్ని కాఫీలు తాగితే పైత్యించదా అన్నట్టు చూశాడు సర్వారావు! ●